ప్రజాజ్యోతి
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
బుధవారం 5 నవంబర్ 2025
పేజీలు : 10

## శ్రీశైలం నిర్వాసితుల ఆశలు

# ఇంకా నెరవేరలేదు





1980లో శ్రీశైలం డ్యాం నిర్మాణం కోసం వనపర్తి, కొల్లాపూర్, అల్లంపూర్ తాలూకాలకు చెందిన పలు గ్రామాల ప్రజలు తమ భూములు, ఇండ్లు, జీవనాధారమంతా కోల్పోయారు. ప్రభుత్వం తరపున అప్పట్లో ఇచ్చిన హామీ "ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం నష్టపరిహారంగా ఇస్తాం నే " నేటికీ అమలు కాలేదు. ఈ మేరకు 98 జీవో ప్రకారం చర్యలు తీసుకుంటామని పలువురు ప్రజాప్రతినిధులు అప్పట్లో హామీ ఇచ్చినప్పటికీ, నిర్వాసితుల ఎదురుచూపులు నలబై ఏళ్లకు పైగా కొనసాగుతున్నాయి.

02



## 603 కోట్లతో మహబూబ్‌నగర్ భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్ట్

- మురుగు నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం
- నగర అభివృద్ధిలో మైలురాయిగా నిలిచే ప్రాజెక్ట్ : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

05





# నాగర్ కర్నూల్ లో దంచి కొట్టిన వాన

02



- ప్రధాన రోడ్డుపై ట్రాఫిక్ జామ్
- కొట్టుకుపోయిన వాహనాలు
- పొంగి పొర్లిన డ్రైనేజిలు
- పూడుకుపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజిలు
- ఇండ్లలోకి చేరిన వర్షపు నీరు






## ఫార్మసిస్టులు సమాజ ఆరోగ్య రక్షకులు

జిల్లా ఎస్పీ డి. జానకి

శ్రీమతి సరోజినీ రాములమ్మ ఫార్మసీ కాలేజీ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం లో పాల్గొన్న ఎస్పీ జానకి



05

## ఉచితకంటి శిబిరాన్ని.. సద్వినియోగం చేసుకోవాలి

**అండపల్లి జలంధర్ రెడ్డి సోదరులు ఎందరికో ఆదర్శనీయం**

**ఎమ్మెల్యే వంశీకృష్ణ .. కంటి వైద్య శిబిరం కరదీపికల విడుదల**




నాగర్ కర్నూల్ నవంబర్ 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) అనూష ప్రాజెక్ట్ లిమిటెడ్, శంకర నేత్రాలయ కంటి వైద్యశాఖ చెన్నై వారి సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న కంటి వైద్య శిబిరాన్ని నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండల కేంద్రంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. అచ్చంపేట క్యాంప్ కార్యాలయంలో నవంబర్ 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహించే కంటి శిబిరంలో కంటిలో శుక్లాలు ఉన్నవారు ఉచిత కంటి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అండపల్లి సోదరులైన రామకృష్ణారెడ్డి,జలంధర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి నియోజకవర్గంలో అనూష ప్రాజెక్ట్ లిమిటెడ్ హైదరాబాద్ సౌజన్యంతో కంటి శిబిరాలు ఏర్పాటు చేసి ఎంతమందికి ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. అదేవిధంగా జలంధర్ రెడ్డి తమ సొంత గ్రామంలో ఐదు కోట్ల రూపాయలు వెచ్చించి రామాలయం తో పాటు బీటీ రోడ్, పాఠశాల పునరుద్ధరణ గ్రామంలో కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని మాచారం గ్రామస్తులు అన్నదమ్ములకు ప్రశంసిస్తున్నారు. కరదీపికల విడుదల కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాచారం గ్రామస్తులు రేనయ్య తదితరులు ఉన్నారు

## నాగర్ కర్నూల్ లో దంచి కొట్టిన వాన

**నాగర్ కర్నూల్ : నవంబర్ 04 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి ప్రధాన రహదారితో పాటు వీధులు నీట మునిగి ప్రజలు ఇబ్బందులు పడడంతో పాటు వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో బస్టాండ్ నుండి హౌసింగ్ బోర్డు వరకు ట్రాఫిక్ జామ్ అయ్యింది. 23 వ, వార్డు లో వర్షపునీరు ఇళ్లలోకి రావడం తో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాలువలు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లు మూసుకుపోవడం వల్ల వర్షపు నీరు రోడ్లపై చేరడంతో పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు.



# శ్రీ శైలం నిర్వాసితుల ఆశలు ఇంకా నెరవేరలేదు

## మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ

**చిన్నంబావి నవంబర్ 4 (ప్రజా జ్యోతి)రిపోర్టర్** ఈ సమస్యపై ఇటీవల కొల్లాపూర్ ఎమ్మెల్యే, ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు పిలుపు మేరకు నిర్వాసితుల ప్రతినిధులు హైదరాబాదులో మంత్రిని కలిశారు. ఈ భేటీలో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ పెబ్బేటి రామచంద్ర రెడ్డి, జంగా బీచుపల్లి యాదవ్, మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వాసితులు తమ ఆవేదనను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ "జూబ్లీహిల్స్ ఎన్నికలతో కొంత బిజీగా ఉన్నాను. ఎన్నికలు ముగిసిన వెంటనే శ్రీశైలం నిర్వాసితుల సమస్యపై రాష్ట్ర స్థాయి సమావేశం ఏర్పాటు చేస్తాను. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు హాజరయ్యేలా చూస్తాను. ఇరిగేషన్ శాఖతో పాటు ఇతర శాఖల్లో ఖాళీల వివరాలు సేకరించి, నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించే దిశగా ప్రభుత్వపరంగా కృషి చేస్తాను" అని తెలిపారు. మరింతగా మంత్రి అన్నారు "నిర్వాసితుల 2000 మంది జాబితాను అప్పట్లో నేను కలెక్టర్ గిరిజ శంకర్‌తో కలిసి సిద్ధం చేయించాను. ఇప్పుడు కూడా అదే దిశలో సానుకూలంగా చర్యలు తీసుకుంటాను" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పెబ్బేటి నారాయణరెడ్డి, డాగోజీ రావు గోవిందు రంగస్వామి, సబీర్ అల్లి, గుమ్మం సుధాకర్ వెంకటం పల్లి నరసింహ, బెక్కెం కాంతయ్య, కొప్పునూర్ ఇంద్రసేనారెడ్డి, మధు, కొత్తకోట కృష్ణ తదితర నిర్వాసితులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇటీవల జటప్రోల్ బహిరంగ సభలో శ్రీశైలం నిర్వాసితుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. మంత్రి జూపల్లి కృష్ణారావు చేసిన భరోసాతో నిర్వాసితుల్లో మళ్లీ కొత్త ఆశలు చిగురించాయి. "మాకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. ప్రతి ఇంటికి ఉద్యోగం ఇవ్వాలి" శ్రీశైలం నిర్వాసితులు మంత్రిగారికి విజ్ఞప్తి చేశారు .




# మద్దతు ధరకు తేమ శాతం కీలకం

## పత్తిని సరిగా అరబెట్టాలని రైతులకు కలెక్టర్ విజ్ఞప్తి

## మిల్లులు మూయరాదని హెచ్చరిక .. రైతులకు ఇబ్బంది కలగకూడదని ఆదేశాలు

**మహబూబ్ నగర్ నవంబర్ 04 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**

పత్తిని సరిగా అరబెట్టుకొని తేమ శాతం 8 నుండి 12 లోపు ఉంచితేనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. పత్తి లూజ్‌గా ఎక్కువ మొత్తంలో తీసుకురావడం మద్దతు ధరకు అర్హత కోల్పోయే పరిస్థితి సృష్టిస్తుందని హెచ్చరించారు.

మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కాటన్ మిల్లులు, సీసీఐ అధికారులు, మార్కెటింగ్, పోలీస్, రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025–26 లో భాగంగా ఎల్1, ఎల్2, ఎల్3 కింద ఉన్న అన్ని కాటన్ మిల్లులు వెంటనే ప్రారంభమవ్వాలి. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి," అని ఆదేశించారు. రాష్ట్ర జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ నవంబర్ 6న కొనుగోళ్లు నిలిపివేయాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. "రైతులు ముందుగానే స్లాట్ బుకింగ్ చేసుకున్నారు, కాబట్టి మిల్లులు మూయడం వల్ల రైతులు ఇబ్బందులు పడకూడదు," అని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో మొత్తం ఐదు మిల్లులు ఉండగా, నాలుగు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, మిగిలిన మిల్లు కూడా వెంటనే ప్రారంభించాలని సీసీఐ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఆర్డీవో నవీన్, వ్యవసాయ అధికారి వెంకటేష్, మార్కెటింగ్ ఏడి బాలమణి, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, మార్కెట్ కమిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వార్డులో పారిశుద్ధ్య పనులు రోడ్డుకు ఇరువైపులా మొలచిన పిచ్చి మొక్కలను జెసిబి తో తొలగింపు.



కొల్లాపూర్ అక్టోబర్ 4 ప్రజా జ్యోతి.
మున్సిపల్ పట్టణ కేంద్రం 11 వార్డులో మొలిచిన పిచ్చి మొక్కలను జెసిపి ద్వారా తొలగించడానికి వార్డు ఇన్చార్జి బుజ్జి రమేష్. మునిసిపల్ కమిషనర్ దృష్టికి వార్డు సమస్యను తీసుకు వెళ్లగా ఆయన మా సమస్యను స్పందించి.మాకు వెంటనే జెసిపి కావాలి అని అడగగా కమిషనర్ తక్షణమే స్పందించి జెసిపిను పంపించారు. వార్డులో వర్షాకాలం ప్రభావం చేత రహదారులకు ఇరువైపులా మొలచిన పిచ్చి మొక్కలను కంపచెట్లను మురుగు నీటిని తొలగిస్తున్న జెసిబి ద్వారా తొలగింపు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం తగు జాగ్రత్తలు.ప్రజలు.ఉండాలని అదేవిధంగా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారు వార్డ్ ప్రజలకు అవగాహన కల్పించారు,కార్యక్రమంలో.కాంగ్రెస్ పార్టీ నాయకులు లచ్చి నాయుడు,మొట్టే శివ కుమార్, మోజర్ల గోపాల్, డికృష్ణ, డిసి రవి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి.




వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్
బాల్య వివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములైనప్పుడే బాలికల హక్కులను పరిరక్షించిన వారమవుతామని ఐసిడిఎస్ సూపర్వైజర్ సోని అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాల సమాచారాన్ని దాచిపెట్టడం వల్ల మైనర్ బాలిక జీవితాన్ని ఆపదలో పడవేసిన వారమవుతామని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని వారు విజ్ఞప్తి చేశారు.డ్రాప్ అవుట్ అయిన బాలికలపై ప్రత్యేక నిఘా పెట్టాల్సిన బాధ్యత అంగన్వాడీ టీచర్లదేనని వారు అన్నారు.అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్న చిన్నారుల్లో తక్కువ బరువు ఉన్న వారిని గుర్తించి వారు శారీరకంగా మానసికంగా ఎదిగేందుకు అవసరమైన వైద్య పరీక్షలు చేయించి ప్రభుత్వం అందిస్తున్న పలు రకాల పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా చిన్నారులకు అందివ్వాలని వారు అంగన్వాడి టీచర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి అంగన్వాడి టీచర్లు సుగుణభాయ్ సువర్ణ. కమల. మహేశ్వరి ఎల్లమ్మ పంచాయతీ వర్కర్లు మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థులందరికీ ఆపార్ ఐడి తప్పనిసరి

### విద్యార్థులందరికీ ఆపార్ ఐడి జెనరేషన్ పూర్తి చేయాలి కలెక్టర్ విజయేంధిర బోయి

### పోలీస్ లైన్స్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



మహబూబ్ నగర్ నవంబర్ 04 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల ఆపార్ ఐడి జెనరేషన్‌ను వందశాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ పోలీస్ లైన్స్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి ఆపార్ ఐడి నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రతి విద్యార్థి వివరాలు డిజిటల్ రికార్డులుగా నమోదవ్వడం అత్యంత ముఖ్యం. ఆపార్ ఐడి ద్వారా విద్యా రంగంలో పారదర్శకత పెరుగుతుంది. కాబట్టి ఎ ఒక్క విద్యార్థి మిగిలిపోకుండా ఐడీలను జెనరేట్ చేయాలి," అని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్శనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మరియు ఇతర అధికారులు కలెక్టర్‌తో పాటు ఉన్నారు.

# టీకాలతోనే గాలికుంటు వ్యాధి నివారణ



కల్వకుర్తి,నవంబర్ 4 ( ప్రజా జ్యోతి ) : పశువులకు సమయానికి టీకా వేస్తే గాలి కుంటు వ్యాధిని నివారించవచ్చని రాష్ట్ర మానిటరింగ్ టీం డాక్టర్ వెంకటయ్య గౌడ్, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్, తెలిపారు. మంగళవారం కల్వకుర్తి మండలంలోని జీడిపల్లి గ్రామంలో పశు వులకు టీకా వేసి, రాష్ట్ర మానిటరింగ్ టీం వెంకటయ్య గౌడ్ జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈనెల 14వ తేదీ వరకు గాలి కుంటు వ్యాధి నివారణకు ఉచిత టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని తెలిపారు. గాలి కుంటు వ్యాధి సోకితే పశువులలో ఉత్పాదక శక్తి పునరుత్పత్తి సామర్థ్యం తగ్గిపోతుందన్నారు గాలికుంటు వ్యాధి నివారణకు ఉచితంగా వేస్తున్న టీకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గాలికుంటు వ్యాధి తీవ్రత అధికమైతే పశువులు మరణించే అవకాశం ఉందన్నారు. మొదటి దశలోనే వ్యాధిని గుర్తించి పశు వైద్య అధికారుల సలహాలు తీసుకుంటే రక్షించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి డాక్టర్ భాస్కర్ రెడ్డి, మండల పశు వైద్య అధికారి డాక్టర్ నాగరాజ్, సిబ్బంది జె వి ఓ రాజు, ప్రణీత, ఆంజనేయులు, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అధిక వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆంజనేయులు




కల్వకుర్తి, నవంబర్ 4 ( ప్రజా జ్యోతి ) : అధిక వర్షాలతో పంట నష్టపోయిన రైతన్నలను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులను ఆదుకోవాలని ఆర్డీఓ జనార్దన్ రెడ్డి కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల కారణంగా రైతులు పండించిన పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లిందన్నారు. ముఖ్యంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పత్తి పంట ఎర్ర గుమ్మడి తెగులు పడి, పొలాలు జాలవారి వేల ఎకరాలు పత్తి పంట చేతికి రాక రైతన్నలు నిండా మునిగి అప్పుల్లో కురుకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు 12 నుండి 15 క్వింటాళ్ల దిగబడి రావాల్సిన పత్తి పంట కేవలం రెండు మూడు క్వింటాళ్లు మాత్రమే వస్తుందన్నారు. ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకొని ఎకరాకు రూ.50000 నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.అలాగే వరి పంట కూడా కోతలకు వచ్చిన సమయంలో కురుస్తున్న వర్షాల వల్ల అనేక చోట్ల పంట వరదల్లో మునిగి, నేలకొరిగి నష్టం జరిగిందన్నారు. కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలలో అగ్రికల్చర్ అధికారులతో వరి పంట నష్టపోయిన రైతుల సమగ్ర సర్వే చేయించి నష్టపోయిన రైతులకు రూ. 30000 నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిలక బాలిరెడ్డి మాట్లాడుతూ రైతన్నలను దృష్టిలో ఉంచుకొని కంపాస్ కిసాన్ యాప్ ను రద్దుచేసి, ఏ షరతులు లేకుండా రైతుల వద్ద సిసిఐ ద్వారా నేరుగా పత్తిని కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఏపీ. మల్లయ్య, పి. పరశురాములు రైతు సంఘం నాయకుడు కిషోర్, టీ. చెన్నయ్య, పర్వతాలు, బీరయ్య,. యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశం ఇంట్లో బంగారం చోరీ



**కల్వకుర్తి, నవంబర్ 4 ( ప్రజా జ్యోతి ) :**
కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్లో నూతనంగా గృహప్రవేశం చేసిన లక్ష్మణ్ గౌడ్ ఇంట్లో మంగళవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తి  చోరీకి పాల్పడ్డాడు. కల్వకుర్తి సీఐ నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం వంగూరు మండలం పోల్కంపల్లికి చెందిన లక్ష్మణ్ గౌడ్, కల్వకుర్తిలో నూతనంగా ఇంటిని కొనుగోలు చేసి,సోమవారం గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు.రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తి గోడ పైనుండి దూకి కాంపౌండ్ లోపలికి వచ్చాడు.మెయిన్ డోర్ పక్కన ఉన్న కిటికీ తెరిచి ఉండడంతో అందులో నుండి చేయి పెట్టి డోర్ తీశాడు. మెయిన్ హాల్లో గృహప్రవేశం సందర్భంగా ఏర్పాటు చేసిన దేవుని బొమ్మల మెడలో ఉన్న బంగారు గొలుసును తీసుకొని బెడ్ రూమ్ లోకి వెళ్లాడు. అక్కడ నిద్రిస్తున్న మహిళ మెడలో ఉన్న మూడున్నర తులాల బంగారు గొలుసును లాక్కొని వెళ్ళాడు. వెంటనే తేరుకుని బాధితురాలు కేకలు వేసినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో బాధితురాలి కుమారుడు లక్ష్మణ్ గౌడ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు సంఘటన స్థలాన్ని క్లూస్ టీం విజిట్ చేయడం జరిగిందన్నారు.

# అక్రమ మద్యం పట్టివేత

**(ప్రజా జ్యోతి):నవంబర్/4/2025/**



నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినిత్ ఆదేశాలు మేరకు కృష్ణ మండలం కున్సీ గ్రామంలో బెల్ట్ షాప్ దుకాణంలో అనుమతి లేకుండా అక్రమంగా మద్యం అమ్ముతున్న సమయంలో, కృష్ణా పోలీసులు మద్యం బాటిళ్లు, మొత్తం, 44 మద్యం బాటిళ్లు ఎస్ఐ ఆధ్వర్యంలో సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్టు ఏఎస్ఐ సురేంద్రబాబు తెలిపారు. అక్రమంగా మద్యం అమ్ముతున్నాట్లైతె, పోలీస్ సిబ్బందులు తెలిపారు. అక్రమంగా బెల్ట్ షాప్ లో మద్యం అమ్మినట్టు తెలిస్తే వారిపై కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు. ఇకపై బెల్ట్ షాపులు ఎక్కడైనా ఉన్నట్లయితే మూసివేయాలి. ఈ మద్యం వల్లనే యూతు చాలా చెడిపోతుంది అన్ని పోలీసులు తెలియజేస్తున్నారు. ఇకపై ఎక్కడ ఉన్న బెల్ట్ షాప్ లు మూతలు మూయాల్సిందే లేకపోతే వారిపై కేసు నమోదు చేయబడుతుంది.

# ఆపదలో ఆదుకున్న డయల్-100 సిబ్బంది- కర్ణాటక ప్రొఫెసర్ కుటుంబానికి అర్ధరాత్రి సహాయం చేసిన మహ్మదాబాద్ పోలీసులు



**మహబూబ్ నగర్ నవంబర్ 04 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** కర్ణాటక రాష్ట్రానికి చెందిన ప్రొఫెసర్ శ్రీనివాస్ కుటుంబం అర్ధరాత్రి రోడ్డుపై ఇబ్బందుల్లో చిక్కుకున్నప్పుడు, మహ్మదాబాద్ బ్లూ కోర్ట్ డయల్-100 సిబ్బంది సమయస్ఫూర్తితో స్పందించి సహాయం అందించారు.వివరాలు ఇలా ఉన్నాయి ప్రొఫెసర్ శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలబురిగి నుండి బెంగళూరుకు కారు ద్వారా ప్రయాణిస్తుండగా, గండ్వీడ్ మండలం రెడ్డిపల్లి గ్రామ సమీపంలో రాత్రి 2 గంటల సమయంలో కారు పెట్రోల్ అయిపోయి రోడ్డుపై ఆగిపోయింది. భయాందోళనకు గురైన వారు వెంటనే డయల్ 100 నంబర్కు కాల్ చేయగా, మహ్మదాబాద్ బ్లూ కోర్ట్కు చెందిన కానిస్టేబుల్ నజీర్, డ్రైవర్ ఆనంద్ వెంటనే స్పందించారు. వారు గండీడ్ పెట్రోల్ బంక్ నుండి పెట్రోల్ తెచ్చి, ఆ కుటుంబానికి సహాయం చేశారు.ఈ సందర్భంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి డయల్-100 సిబ్బంది నజీర్, ఆనంద్ల సేవాభావాన్ని అభినందించారు. అర్ధరాత్రి సమయంలో ప్రజలకు అండగా నిలిచి సహాయం చేయడం పోలీసుల నిబద్ధతను ప్రతిబింబిస్తోందని ఆమె పేర్కొన్నారు. జిల్లా పోలీసు అధికారులు కూడా డయల్-100 సిబ్బంది చురుకైన స్పందనను ప్రశంసిస్తూ, ఎప్పుడైనా ఎక్కడైనా ప్రజలకు సహాయం చేయడమే పోలీసుల ధర్మమని అన్నారు.మహబూబ్ నగర్ నవంబర్ 04 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) కర్ణాటక రాష్ట్రానికి చెందిన ప్రొఫెసర్ శ్రీనివాస్ కుటుంబం అర్ధరాత్రి రోడ్డుపై ఇబ్బందుల్లో చిక్కుకున్నప్పుడు, మహ్మదాబాద్ బ్లూ కోర్ట్ డయల్-100 సిబ్బంది సమయస్ఫూర్తితో స్పందించి సహాయం అందించారు. వివరాలు ఇలా ఉన్నాయి ప్రొఫెసర్ శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలబురిగి నుండి బెంగళూరుకు కారు ద్వారా ప్రయాణిస్తుండగా, గండ్వీడ్ మండలం రెడ్డిపల్లి గ్రామ సమీపంలో రాత్రి 2 గంటల సమయంలో కారు పెట్రోల్ అయిపోయి రోడ్డుపై ఆగిపోయింది. భయాందోళనకు గురైన వారు వెంటనే డయల్ 100 నంబర్కు కాల్ చేయగా, మహ్మదాబాద్ బ్లూ కోర్ట్కు చెందిన కానిస్టేబుల్ నజీర్, డ్రైవర్ ఆనంద్ వెంటనే స్పందించారు. వారు గండిడ్ పెట్రోల్ బంక్ నుండి పెట్రోల్ తెచ్చి, ఆ కుటుంబానికి సహాయం చేశారు.ఈ సందర్భంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి డయల్-100 సిబ్బంది నజీర్, ఆనంద్ల సేవాభావాన్ని అభినందించారు. అర్ధరాత్రి సమయంలో ప్రజలకు అండగా నిలిచి సహాయం చేయడం పోలీసుల నిబద్ధతను ప్రతిబింబిస్తోందని ఆమె పేర్కొన్నారు. జిల్లా పోలీసు అధికారులు కూడా డయల్-100 సిబ్బంది చురుకైన స్పందనను ప్రశంసిస్తూ, ఎప్పుడైనా ఎక్కడైనా ప్రజలకు సహాయం చేయడమే పోలీసుల ధర్మమని అన్నారు.

# సమాజంలోని అన్ని వర్గాలకు వాసవి క్లబ్ సేవలు

## ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు



**కల్వకుర్తి, నవంబర్ 4 (ప్రజా జ్యోతి):**
వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా సమాజంలోని అన్ని వర్గాలకు సామాజిక సేవలు అందిస్తున్నామని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు అన్నారు. మంగళవారం తన నివాసంలో వాసవి క్లబ్, వనిత క్లబ్ కల్వకుర్తి నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో వాసవి క్లబ్ ల ఆధ్వర్యంలో సేవలునిర్వహిస్తున్నామన్నారు. చేసిన సేవలకు రాష్ట్రపతి అవార్డు సైతం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కు లభించింది అన్నారు. కల్వకుర్తి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు మరింత ముందుకు తీసుకువెళ్లాలని రమేష్ బాబు కోరారు. సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షునిగా బాదం హరీష్, కార్యదర్శిగా గోవింద సంతోష్, కోశాధికారిగా మాచిపెద్ది రవి, వనిత క్లబ్ అధ్యక్షురాలుగా బాదం సాయి లక్ష్మి, కార్యదర్శిగా గోవిందు మౌనిక, కోశాధికారిగా మాచిపెద్ది కల్పనలు 10 10 ఫాం ను ఎలెక్ట్ గవర్నర్ కల్మిచర్ల రమేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 లో క్లబ్ల ద్వారా సేవలను పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ కోశాధికారి కల్వ హరికృష్ణ మాట్లాడుతూ గతానికి భిన్నంగా సేవలను కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శివా జగదీశ్వర్, కల్మిచర్ల గోపాల్, చిదిరి శ్రీనివాస్, జూలూరు సత్యం, సంతోష్, అశోక్, మాజీ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, కల్మిచెర్లస్రవంతి, అధ్యక్షుడు బాదం రాఘవేందర్, బాదం ధనలక్ష్మి, కార్యదర్శి నీలా కోటేశ్వర్, కోశాధికారి మాచి పెద్ది రవి, కల్పన, చిగుళ్ల పల్లి శ్రీధర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# చెంచు కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించండి

## జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశాలు



**మహబూబ్ నగర్ నవంబర్ 04 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** పి.ఎం.జన్ మన్ పథకం కింద చెంచు కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమగ్రంగా అందించాలంటూ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, గండీడ్, హన్వాడ, మహబూబ్‌నగర్ రూరల్, మహ్మదాబాద్, నవాబుపేట మండలాల్లోని 16 హ్యాబిటేషన్లలో ఉన్న 481 చెంచు కుటుంబాలకు పథకం సక్రమంగా అమలు చేయాలని సూచించారు. ఆధార్ లేని వారికి ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు, జన్ ధన్ అకౌంట్లు, కుల ధృవపత్రాలు, రేషన్ కార్డులు, పీఎం కిసాన్ నిధి, పీఎం సమ్మాన్ నిధి, కిసాన్ క్రెడిట్ కార్డులు తప్పనిసరిగా అందించాలని తెలిపారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాల లబ్ధి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరికీ జనన ధృవపత్రాలు వేగంగా మంజూరు చేయాలని, జాబ్ కార్డులు, వృద్ధాప్య, వితంతు, డిసేబుల్ పెన్షన్లు ఇవ్వాలని ఆదేశించారు. చెంచు హ్యాబిటేషన్లలో జి.పి. భవనాలు, ప్రైమరీ పాఠశాలలు, రహదారులు, మంచినీటి సదుపాయం, విద్యుత్, అంగన్వాడీలు వంటి మౌలిక సదుపాయాలను ఏర్పరచాలని సంబంధిత శాఖాధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె. జనార్ధన్, డీ.ఆర్.డీ.ఓ. నరసింహులు, మహిళా శిశు సంక్షేమ అధికారి జరీనా బేగం, వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ చంద్రశేఖర్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఫార్మసిస్టులు సమాజ ఆరోగ్య రక్షకులు : జిల్లా ఎస్పీ డి. జానకి

**మహబూబ్ నగర్ నవంబర్ 04 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** శ్రీమతి సరోజినీ రాములమ్మ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, మహబూబ్‌నగర్ లో సోమవారం జరిగిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి జిల్లా ఎస్పీ దరావత్ జానకి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "ఫార్మసీ రంగం ఆరోగ్య పరిరక్షణలో అత్యంత కీలకం. ఫార్మసిస్టులు మందుల సరైన వినియోగం, మత్తు పదార్థాల దుర్వినియోగం నివారణలో ముఖ్య పాత్ర పోషించాలి. డ్రగ్ దుర్వినియోగం యువతను, సమాజాన్ని నాశనం చేస్తోంది. కాబట్టి మీరు ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, నిజాయితీ, క్రమశిక్షణ, మానవతా విలువలను పాటిస్తూ ఆదర్శంగా నిలవాలి," అని అన్నారు. అనంతరం ఎస్పీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ పి. బాల్‌రాజ్, ప్రిన్సిపల్ రామచంద్రయ్య, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కెప్టెన్ శ్రీనివాస్, జైల్ సూపరింటెండెంట్ వెంకటేశం, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డులో ఉన్న మొక్కజొన్న విత్తనాలను కొనుగోలు చేయాలి

## బిజెపి పార్టీ నాయకులు ఏవో. ఏడి. చిన్న హుస్సేన్ కు.వినతిపత్రం సమర్పించారు.



**కొల్లాపూర్ అక్టోబర్ 4 ప్రజా జ్యోతి.** మార్కెట్ యార్డులో ఉన్న మొక్కజొన్న విత్తనాలను అన్నిటిని వెంటనే కొనుగోలు చేయాలని బిజెపి పార్టీ నాయకులు మొక్కజొన్న రైతులు కలిసి కొల్లాపూర్ వ్యవసాయ అధికారికి ఏవో. ఏడి. చిన్న హుస్సేన్కు రైతుల డిమాండ్లతో కూడిన వినతి పత్రంఅందజేశారు. నియోజకవర్గంలో రైతులు పండించిన మొక్కజొన్న పంటలు అతి భారీ వర్షాల వలన రైతులు నష్టపోతున్నారు. ఆదుకోవలసిన మంత్రి జూపల్లి కృష్ణారావు ఎక్కడ ఇక్కడ వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్నలను అధికారులు కొనుగోలు చేయలేకపోతున్నారు. ఎందుకు మీరు కొనరు అని రైతులు అధికారులను నిలదీశారు అయినా అధికారులకు స్పందించడం లేదు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రైతులు. రైతులకు కొరకు జైలుకి పోయినాడు మా నాయకుడు అని ఆయన అనుచరులు ప్రబాలు పలుకుతున్నారు అయినా ఆయన అనుచరులు ఒక్కరూ కూడా మార్కెట్ యార్డ్ దగ్గర రైతును స్పందించిన చరిత్ర లేదు. కొల్లాపూర్ నియోజక వర్గం మంత్రి ఇలాకథులో రైతులు పండించిన మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు లేక హరిగోశలు పడుతున్న సంగతి మంత్రికి తెలవదా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల విషయంలో ఇంత జరుగుతుంటే రాష్ట్రంలో నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీగా కొనసాగుతున్న ప్రతిపక్ష నేతలు కూడా ఎక్కడికి వచ్చి మొక్కజొన్న రైతులను మార్కెట్ దగ్గర స్పందించడం లేదని మాట్లాడారు. గ్రామాలలో రైతులు పండించి నటువంటి మొక్కజొన్నను అధికారులు కొనాలని వారి డిమాండ్ చేశారు. వానలు పడి దాన్యం తడిసిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు, కనుక ప్రభుత్వము ఎలాంటి షరతులు లేకుండా రైతులు పండించినటువంటి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేపటి నుంచి మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని వ్యవసాయ మార్కెట్ అధికారి ఏవో రైతులకు మాట ఇచ్చారు. కార్యక్రమంలో. బిజెపి పార్టీ జిల్లా నాయకులు తమటం సాయి కృష్ణ గౌడ్. చంద్రశేఖర రావు. రమేష్ గౌడ్. పరమేశు. ఇమ్రాన్ ఖాన్. రమేష్ యాదవ్. బాలకృష్ణ. కురుమూర్తి. రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 603 కోట్లతో మహబూబ్‌నగర్ భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్టు




**మహబూబ్‌నగర్, నవంబర్ 04 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి కోసం మొత్తం 603 కోట్ల వ్యయంతో భారీ ప్రాజెక్టుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు .మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడిన ఆయన "నగర ప్రజలు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న మురుగు నీటి సమస్యలకు ఇది శాశ్వత పరిష్కార మవుతుంది. శుభ్రమైన, ఆరోగ్యకరమైన పట్టణ నిర్మాణం దిశగా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది," అని అన్నారు.

ఈ ప్రాజెక్టులో నేషనల్ హౌసింగ్ బ్యాంక్ నుండి 430.32 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ వాటా 172.68 కోట్లు ఉండనున్నాయని తెలిపారు. ఈ నిధులు అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా విడుదలైనట్లు పేర్కొన్నారు. త్వరలో టెండర్ ప్రక్రియ పారంభమవుతుందని, పనులు అత్యుత్తమ నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖలతో సమన్వయం జరుపుతామని చెప్పారు.

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు మహబూబ్‌నగర్‌కు ఐఐఐటీ /నిట్ తెచ్చి, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తానని వాగ్దానం చేసిన విషయాన్ని గుర్తుచేసిన ఎమ్మెల్యే, "ఐఐఐటీ ఇప్పటికే 240 మంది విద్యార్థులతో ప్రారంభమైంది. ఇప్పుడు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ కూడా అమలు దిశగా సాగుతుండటం సంతోషకరం," అన్నారు. ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత ఇప్పటివరకు సుమారు 1000 కోట్ల నిధులు మహబూబ్‌నగర్ అభివృద్ధికి తెచ్చానని, కొన్ని పనులు పూర్తికాగా, మరికొన్ని టెండర్ లేదా గ్రౌండింగ్ దశలో ఉన్నాయని వివరించారు.

"29 ఏళ్ల వయసులోనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం వదిలి, తెలంగాణ ఉద్యమంలో ప్రజల కోసం పోరాటం చేశాను. ప్రజల సంక్షేమమే నా ధ్యేయం. మహబూబ్‌నగర్ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సే నా మొదటి ప్రాధాన్యత," అని తెలిపారు.

"రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారంతో నిధులు తెచ్చేందుకు నేను ఎల్లప్పుడూ కృషి చేస్తున్నాను. ఏ పార్టీ అని నేను చూడను మహబూబ్‌నగర్ అభివృద్ధి మాత్రమే నా లక్ష్యం," అని ఆయన స్పష్టం చేశారు.

గతంలో మహబూబ్‌నగర్ అభివృద్ధికి ఈ స్థాయిలో ప్రాజెక్టులు ఎవరు తెచ్చారో నిరూపిస్తే చర్చకు సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, శ్రీనివాస్ యాదవ్, వేణుగోపాల్ గురుస్వామి, నారాయణ గురుస్వామి, గుండా మనోహర్ గురుస్వామి, శశిధర్ రెడ్డి గురుస్వామి, ఇటుకబట్టి శ్రీను గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పార్ట్‌టైం జాబ్స్ ఆఫర్లతో జాగ్రత్త

**సోషల్ మీడియాలో కనిపించే ప్రకటనలు చూసి మోసపోవద్దు.**

**ఇంట్లో ఉంటూనే సంపాదించవచ్చనే మాటలు నమ్మి ఎలాంటి లింక్స్ క్లిక్ చేయొద్దు.మేలుకో యువతరమా. మార్చుకో మీ బతుకులు, రేపటి తరానికి ఆదర్శంగా నిలుచు.**




కొల్లాపూర్ నవంబర్ 4 ప్రజా జ్యోతి.
ఇప్పుడు ఉన్న యువతరంలో డబ్బులు సంపాదించాలి అన్న ఆలోచన యువకులకు విపరీతమైన కోరిక కలిగింది కానీ ఇప్పుడు మాత్రం తన దగ్గర ఉన్న స్మార్ట్ ఫోన్లో ఎగబడి వస్తున్న మెసేజ్లను ఎగబడి చూస్తారు. కానీ అవి మంచివే చెడ్డవే అని ఏమాత్రం ఆలోచన చేయరు, ఎందుకంటే ఒట్టిగా డబ్బులు రావాలని ఆశపడతారు కష్టపడకుండా వచ్చేది ఎప్పటికీ మన దగ్గర ఉండదు. కష్టపడి వచ్చినది మన దగ్గర శాశ్వతంగా ఉంటది అన్న విషయము ఇప్పుడున్న యువతరానికి తెలియదు తెలిసిన దాని టేకిటీజీగా తీసుకుంటున్న యువతరం. ఇంట్లో కూర్చొని ఆలోచన చేస్తే డబ్బులు రావు. స్మార్ట్ ఫోన్ లో రివ్వు ఇస్తే డబ్బులు ఇచ్చేయరు, ఈజీగా డబ్బులు సంపాదించడం అంటే చాలా కష్టంగా ఉంటుంది అనే విషయం ఈనాటి తరం యువకులు లేటుగా తెలుసుకుంటున్నారు. ఎందుకంటే సెల్ ఫోన్ లో పార్ట్ టైం జాబు ప్రకటనలతో మెసేజ్లు పెట్టడం లింకులు చేయడము అలాంటివి చూసి యువకులు తొందర కనెక్ట్ అవుతున్నారు దాని వలన యువకులకు చాలా అనర్థాలకు దారి తీస్తుంది. ఇంట్లో తల్లిదండ్రులు ఎంత చెప్పినా గాని అర్థం చేసుకొని యువతరం కానీ నేటి రేపటి భవిష్యత్తులో వారు వారి తల్లి స్థానంలో ఉన్నప్పుడు యువతరానికి అర్థమవుతుంది. ఏదైనా సులభంగా వస్తుంది అంటే అందులో మోసం ఉందని గ్రహించాలి కానీ ఇప్పుడు ఉన్న యువతరం మాత్రము ఇవంతా ఒట్టి బూటకం అనే భ్రమలో నమ్ముతున్నారు. సెల్ ఫోన్ లో వచ్చిన మెసేజ్లను చూసి యువతరం నమ్మి ఫర్ టైం జాబులో జాయినింగ్ అవుతూ

తొలుత లాభాలు బాగానే వస్తుంది అని బలంగా నమ్ముతారు. ఆ తర్వాత నిన్ను నీ బయోడేటా మొత్తం సేకరించి నిన్ను నమ్మించి సర్వం దోచేస్తారు. ఈ విషయాన్ని లేటుగా యువతరం ఇప్పుడు ఉన్న జనరేషన్లో తెలుసుకుంటున్నారు. కానీ ఏమి లా భం పెద్దలు చెప్పిన మాట వినడం లేదు, చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకుంటే లాభం ఏముంటుంది. ఇప్పటికైనా యువతరమా మీరు మీ సెల్ ఫోన్ లో వస్తున్న ఫేక్ న్యూస్ లింక్లను షేర్ చేసుకోవద్దు మోసపోవద్దని పలుసార్లు పోలీసు భద్రత వాళ్ళు కూడా హెచ్చరిస్తున్నారు అయినా యువతరం భ్రమలోనే మునిగిపోతున్నారు. మీ ఇంటిలో కుటుంబంలో మిగిలిన అక్క చెల్లి తమ్ముడు అన్న అమ్మ నాన్న అందరూ నీ పైన పెట్టుకున్నాశలను వమ్ము చేయద్దని పోలీస్ భద్రత నిన్ను కోరడమైనది. మేలుకో యువతరమా మార్చుకో బతుకులు. రేపటి సమాజానికి ఆదర్శంగా నిలుచు. ఇది పోలీసు భద్రత వారి హెచ్చరిక.

## "పెద్దమారూర్ గ్రామంలో కార్తిక మాసం రెండవ వారం సందర్భంగా

# ఉసిరి చెట్టు క్రింద ప్రత్యేక పూజలు

**భక్తి, ఐక్యతా స్ఫూర్తి నిండిన ఈ కార్తిక వనభోజన పర్వం గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచింది.**



చిన్నంబావి అక్టోబర్ 4 ( ప్రజాజ్యోతి ) రిపోర్టర్ చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామంలో ఈరోజు కార్తిక మాసం రెండవ వారం సందర్భంగా శ్రీ శ్రీ రామాలయం టెంపుల్ ఆలయంలో ఉసిరి చెట్టు కింద వనభోజనం రథం పెద్ద మారూర్ గ్రామ ప్రజల సహకారంతో వనభోజనం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది వివిధ దాతల సహకారంతో దేవాలయ సంఘం ఆధ్వర్యంలో భక్తులుచే ఘనంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఉదయం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ అర్చకులు ప్రసాద్ శర్మ స్వామివారికి మారేడు దళాలతో అభిషేకం అర్చన ప్రత్యేక పూజలు చేశారు అలాగే ఉసిరి చెట్టు కింద వనభోజనాలు కార్తిక పౌర్ణమి సందర్భంగా మారేడు దళలతో పూజించడం శివునికి అత్యున్నత ప్రీతి కరమని భావించి భక్తులు ఆరాధనతో పాల్గొన్నారు ఆలయం ప్రాణంగం "హర హర మహాదేవ" వినాదాలతో మార్మోగింది మహిళలు దీపాలు వెలిగించి పత్రాలు నిర్వర్తించారు ఈ కార్యక్రమంలో బి రమణయ్య, శివ రెడ్డి, వెంకటేశ్వర్ రావు, బి శ్రీనివాసులు, లొంక సత్యమ్మ, టి బాలస్వామి జగ్గారి భగవంతు రెడ్డి జనార్దన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నరేందర్ గౌడ్ కోంటి శివ వడ్ల బిచ్చన్న చట్టమోని ఆంజనేయులు శివ స్వామి జెడ్ బాల్ రెడ్డి కుమ్మరి ఉష్ణయ్య లక్ష్మి పల్లి గ్రామ అయ్యప్ప స్వాములు ఎద్దుల మహేశ్వర్ రెడ్డి భాస్కర్ సురేష్ బి సురేష్ చరణ్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు

# అయ్యప్ప స్వాముల అన్నప్రసాద క్షేత్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్‌నగర్, నవంబర్ 4 ప్రజా జ్యోతి.
ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నగరంలోని న్యూ ప్రేమ్ నగర్, ఇండస్ట్రియల్ ఏరియాలో అయ్యప్ప స్వాముల కోసం అన్నప్రసాద క్షేత్రాన్ని ముడా నిధులతో నూతనంగా నిర్మించారు. ఎమ్మెల్యే మంగళవారం అయ్యప్ప స్వాములు అన్నప్రసాద క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి వారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం వడ్డించారు. అన్నప్రసాద క్షేత్రాన్ని పరిశీలించి, అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఎమ్మెల్యే ఆదేశించారు. నిర్వాహకులతో సమావేశమై అభివృద్ధి అంశాలపై చర్చించారు. భక్తులకు అందించే సేవలను మరింత విస్తరించాలని సూచించారు. అయ్యప్ప భక్తుల సేవలో అన్నప్రసాద క్షేత్రం ఎల్లప్పుడూ నిలవాలని ఆకాంక్షించారు. ఈ అవకాశాన్ని మహబూబ్ నగర్ కు వచ్చే అయ్యప్ప స్వాములు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘువేంధర్, శ్రీనివాస్ యాదవ్, వేణుగోపాల్ గురుస్వామి, నారాయణ గురుస్వామి, గుండా మనోహర్ గురుస్వామి, శశిధర్ రెడ్డి గురుస్వామి, ఇటుకబట్టి శ్రీను గురుస్వామి పాల్గొన్నారు.